# కెసిఆర్ పాలనకు చరమ గీతం పాడుదాం

- విజయశాంతి పాతికేళ్ల రాజకీయ ప్రస్థానంలో బిజెపి నేతలు
- రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్
- హాజరైన తరుణ్‌చుగ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పలువురు నేతలు
- తెలంగాణ రాకూడదనే కెసిఆర్ సహా

చాలామంది ఎంపిలు భావించారు: విజయశాంతి



**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** చిన్నచిన్న సమస్యలకు ఇబ్బందిపడి భావోద్వేగాలతో బిజెపికి దూరమైన వారిని నేను ఒక్కటే కోరుతున్నా. సైద్ధాంతిక భావాలుండి పార్టీని వీడిన వారంతా బిజెపిలోకి రావాలి, అందరం కలిసి కెసిఆర్ నియంత పాలపై పోరాటం చేద్దామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌న పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి రాజకీయాల్లోకి వచ్చి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తమిళనాడు సహాయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, వివేక్, మాజీ మంత్రి బాబుమోహన్, మాజీ ఎంపిలు వారా సురేష్‌రెడ్డి, రవీంద్రనాయక్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయశాంతిని ఘనంగా సన్మానించారు. సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వాళ్లు రాజకీయాల్లో కొనసాగడం మామూలు విషయం కాదు. సినిమా గ్లామర్ ప్రపంచం. రాజకీయాల్లో ప్రశంసలకంటే విమర్శలే ఎక్కువ అన్నారు. అవన్నీ తట్టుకుని తెలంగాణ ఉద్యమకారిణి గర్విస్తూ 25 ఏళ్ల పూర్తి చేసుకోవడం సంతోషం అన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో మధ్యలో పార్టీని వీడినప్పటికీ తిరిగి పార్టీలోకి వచ్చిన విజయశాంతికి చివరి మజిలీ బిజెపి కావాలన్నారు. చాయ్ వాలా ప్రధాని అయ్యారు, ఆదివాసీ మహిళ రాష్ట్రపతి అయ్యారు. తాను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడినైనా తప్పు చేస్తే అడిగే హక్కు కార్యకర్తలకు ఉంటుందని, నేనుసరి చేసుకోకపోతే హైకమాండ్‌కు చెప్పుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రాంతీయ పార్టీల్లో ఆ పరిస్థితి ఉండదన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన విజయశాంతి, తెలంగాణ ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తున్నారన్నారు. కెసిఆర్ తన యాస, భాష, జిమ్మిక్కులతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, ఏ ఆశయం కోసం తెలంగాణ సాధించుకున్నామో, ఆ ఆశయ సాధన కోసం మనమంతా పోరాడతాం అన్నారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ విజయశాంతి అంటే మహిళలకు ప్రత్యేక అభిమానం అన్నారు. కెసిఆర్ లేకపోయినా తెలంగాణ బిల్లుకు మద్దతు పలికారని, ఎవరికి తలవంచకుండా విజయశాంతి పోరాటం చేశారన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు విజయశాంతి ఎంతో పోరాటం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమకారులను బిఆర్ఎస్ వాడుకుని వదిలేసిందన్నారు. మాజీ ఎంపి విజయశాంతి మాట్లాడుతూ తనది చాలా పెద్ద ప్రయాణం అన్నారు. 1998 జనవరి 21 వాజ్‌పేయి, అద్వానిలను కలిసానని, నాకు బిజెపి సిద్ధాంతాలు నచ్చాయన్నారు. తెలంగాణలో జరిగిన అన్యాయంపై పోరాడేందుకు రాజకీయాల్లోకి వచ్చాను. నాకుపదవులపై ఆశ లేదన్నారు. తెలంగాణ ఏర్పడాలనే కోరిక ఉండేదన్నారు. అందుకే సమైక్యవాదులతో పోరా తల్లి తెలంగాణ పార్టీ పెట్టాను. ఆ రోజు పార్టీని వీడినందుకు ఏ నాలుగున్నరేళ్ల పార్టీని నడిపి ఎన్నో సమస్యలపై పోరాడానన్నారు. తె పేరుతో ముసుగు కప్పుకుని వచ్చి నమ్మించి మోసం చేశారన్నారు. చేసినప్పటికీ నుంచి నేను ఏనాడు ప్రశాంతంగా లేను అన్నారు. అనుభవించానని, ఎంపిగా పోటీ చేసిన సమయంలో ఒడగొ కుట్ర చేశారన్నారు. 2013లో తెలంగాణ ప్రకటనరాగానే అదే రోజు రా సస్పెండ్ చేశారని, నా తప్పేమిటో చెప్పలేదన్నారు. నాకు కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. పార్లమెంటులో బిల్లు పెట్టి తెలంగాణ రాకూడదనే కెసిఆర్‌తో సహా చాలా మంది భావించారన్నారు. నా ఒంట్లో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణాకి చేసుకుంటానన్నారు. మోడి మళ్లీ ప్రధాని అవుతారని, న నాయకత్వంలోనే బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు.

# మళ్లీ బీజేపీలోకి రండి

- పార్టీని వీడిన నేతలకు బండి సంజయ్ పిలుపు
- విజయశాంతి 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం సందర్భంగా సన్మానం



విజయశాంతికి కరవాలం బహూకరిస్తున్న బండి సంజయ్, తరుణ్‌ఛుగ్. చిత్రంలో కిషన్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: బీజేపీలో గతంలో చిన్న చిన్న సమస్యలతో ఇబ్బందిపడి, భావోద్వేగాలతో పార్టీని వీడిన వారు, సైద్ధాంతిక భావాలున్న నేతలు తిరిగి పార్టీలోకి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. అందరం కలిసి కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడి బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామిక తెలంగాణను సాధించుకుందామన్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే ప్రజలు బిచ్చమెత్తుకునే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యురాలు విజయశాంతి 25 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను పార్టీనేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ బీజేపీలో కార్యకర్తలు కూడా ప్రధాని, రాష్ట్రపతి అయ్యే అవకాశాలుంటాయన్నారు. పార్టీలో తాను తప్పు చేసినా అడిగే హక్కు కార్యకర్తలకు ఉంటుందని, తాను సరిచేసుకోకపోతే ఢిల్లీనాయకత్వానికి చెప్పే వీలుంటుందన్నారు. బీఆర్ఎస్‌లో ఆ పరిస్థితి ఉంటుందా అని ప్రశ్నించారు. సినిమా గ్లామర్ ప్రపంచం. రాజకీయాల్లో ప్రశంసలకంటే విమర్శలే ఎక్కువ, అవన్నీ తట్టుకుని తెలంగాణ ఉద్యమకారిణిగా గర్జిస్తూ విజయశాంతి 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం సంతోషమన్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.,. విజయశాంతి ఎవరికీ తలవంచకుండా పనిచేసి రాజకీయాల్లో తనకంటూ ఓ గుర్తింపును సంపాదించుకున్నారన్నారు. తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడేందుకు విజయశాంతి ఎంతో పోరాటం చేస్తున్నారని రాష్ట్రపార్టీ ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ ప్రశంసించారు.

## నన్ను ఓడించేందుకు కేసీఆర్ ప్రయత్నించారు

టీఆర్ఎస్ నేతగా ఉన్నపుడే ఎన్నికల్లో తనను ఓడించేందుకు కేసీఆర్ ప్రయత్నించారని విజయశాంతి చెప్పారు. అందుకే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన రోజే తనను సస్పెండ్ చేశారన్నారు. 'కేసీఆర్ ఒక విషసర్పం. ఆయనకు మరోసారి అధికారమిస్తే రాష్ట్రంలో ప్రజలు బతకలేని పరిస్థితులు ఏర్పడతాయి. ఇప్పటికే రాష్ట్రం రాంగ్ పర్సన్ చేతుల్లోకి వెళ్లింది. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి' అని కోరారు.

# బీజేపిని వీడిన నేతలంతా..

# తిరిగి రండి!

- కాషాయ కండువా కప్పుకోండి
- అంతా కలిసి కేసీఆర్‌పై పోరాడుదాం: బండి సంజయ్



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** పార్టీని వీడిన సైద్ధాంతిక భావాలున్న వారంతా తిరిగి పార్టీలో చేరాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. చిన్న చిన్న సమస్యలతో భావోద్వేగాలకు గురై పార్టీని వీడిన వారంతా తిరిగి రావాలని కోరారు. సైద్ధాంతిక భావాలున్న వారంతా తిరిగి కాషాయం కండువా కప్పుకోవాలని అందరం కలిసి సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలనపై పోరాడుదామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజాస్వామిక తెలంగాణను సాధించుకుందామన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తాను తప్పు చేస్తే నిలదీసే హక్కు కార్యకర్తలకు ఉంటుందని, తాను తీరు సరిచేసుకోకపోతే హైకమాండ్‌కైనా ఫిర్యాదు చేయొచ్చన్నారు. సమస్య ఉంటే చర్చించుకుని పరిష్కరించుకుందామని, సిద్ధాంతం కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి విజయశాంతి వచ్చి 25ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా బీజేపీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలను ఆదుకునేందుకు కలిసి పోరాడుదామన్నారు. ఉద్యమకారులను సీఎం కేసీఆర్ మోసం చేశారని, బీజేపీలో ఉంటేనే అవకాశాలు వస్తాయని బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రాంతీయ, కుటుంబ పార్టీల్లో అవకాశాలు ఉండవన్నారు. తెలంగాణ కోసం పార్లమెంట్‌లో కొట్లాడింది విజయశాంతి మాత్రమేనని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నేత విజయశాంతి అని ప్రశంసించారు. తన యాస, భాష, జిమ్మిక్కులతో ప్రజలను కేసీఆర్ నమ్మించి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. కాగా... మాజీ ఎంపీ, సీనియర్ నటి, బీజేపీ నేత జమున మృతి బాధాకరమని బండి సంజయ్ సంతాపం వ్యక్తం చేశారు. మహిళలు చైతన్యంతో అన్ని రంగాల్లో ముందుకు రావాలని కోరుకునే వారని, ఆమె ఆలోచనా విధానం మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. జమున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**తెలంగాణ బిల్లు పాస్ అవ్వడంలో విజయశాంతిది కీలకపాత్ర: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

పార్లమెంట్‌లో కేసీఆర్ లేకపోయినా తెలంగాణ బిల్లు పాస్ చేయించడంలో విజయశాంతి కీలకంగా పనిచేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 25ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయశాంతికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీలో చేరిన తర్వాత రాష్ట్రమంతటా విజయశాంతి విస్తృతంగా పర్యటించారని చెప్పారు. తన ఎన్నికల సభలో కూడా ఆమె పాల్గొన్నారని చెప్పారు. విజయశాంతి అంటే మహిళలకు ప్రత్యేకంగా అభిమానమన్నారు. విజయశాంతి బీజేపీలోనే 50ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.

**తెలంగాణ అస్తిత్వ ప్రతీక విజయశాంతి: బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్**

తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు విజయశాంతి ఎంతో పోరాటం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ కొనియాడారు. విజయశాంతి 25ఏళ్ల రాజకీయ ప్రస్థాన సభలో పాల్గొనేందుకే ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చానని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను టీఆర్ఎస్ వాడుకుని వదిలేసిందని దుయ్యబట్టారు. విజయశాంతి మరింతగా రాజకీయాల్లో రాణించాలని, మరో పాతికేళ్లు రాజకీయాల్లోనే కొనసాగాలని ఆకాంక్షించారు.

"రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే ఎవరూ బ్రతకరు. రైతుల భూములు కూడా లాక్కుంటాడు. మరోసారి అధికారంలోకి వస్తే ఎవరికీ పింఛన్లు ఇవ్వడు" అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మాజీ ఎంపీ విజయశాంతి స్పష్టం చేశారు. టీఆర్ఎస్‌లో చేరిన మొదటి రోజు నుంచి తనను కేసీఆర్ వేధించాడని, చివరకు పార్టీ నుంచి అకారణంగా సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు కేసీఆర్‌ను నిలదీసే అవకాశం ఉన్నా తెలంగాణ రాష్ట్ర బిల్లు పార్లమెంట్‌లో పాస్ కావాలన్న కారణంతో నిలదీయలేదని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర బిల్లు పాస్ అయ్యే రోజున కేసీఆర్ సభలో 2 నిమిషాలకు మించి లేడని, తాను ఒక్కతినే బిల్లు పాస్ అయ్యేంత వరకు తోటి ఎంపీల నుంచి వేధింపులు ఎదుర్కొంటూ చివరి వరకు నిలబడ్డానని చెప్పారు. తెలంగాణను బీజేపీ అభివృద్ధి చేస్తుందనే నమ్మకం తనకుందన్నారు. కేసీఆర్‌ను గద్దె దించేందుకు అంతా కలిసి పనిచేద్దామని, కష్టపడితే బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై పోరాడేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనకు పదవులపై ఆశ లేదని పేర్కొన్నారు. తన ఒంట్లో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణకు సేవ చేస్తానన్నారు.



విజయశాంతిని సన్మానిస్తున్న తరుణ్ చుగ్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి

# కేసీఆర్ మళ్లా గెలిస్తే.. జనాన్ని బతకనీయడు

## ఆయన నమ్మదగిన వ్యక్తి కాదు.. విష సర్పం

## తెలంగాణ సంపదపైనే కేసీఆర్ కన్ను: విజయశాంతి

- ఆయనను గద్దె దింపడానికి అంతా కలిసి పనిచేద్దామని పిలుపు
- బీజేపీ స్టేట్ ఆఫీసులో 'విజయశాంతి 25 ఏండ్ల రాజకీయ ప్రస్థానం' ప్రోగ్రామ్
- సైద్ధాంతిక భావాలున్న నాయకులారా బీజేపీలోకి తిరిగి రండి: సంజయ్
- పార్లమెంట్‌లో విజయశాంతి ప్రజల వాణి వినిపించారు: కిషన్ రెడ్డి
- విజయశాంతి చేసిన పోరాటాలు మరువలేనివి: తరుణ్ చుగ్
- తెలంగాణ కోసం టీఆర్ఎస్ తరఫున పోరాడింది విజయశాంతి ఒక్కరే: వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, వెలుగు:

"కేసీఆర్‌కు మరోసారి అధికారం ఇస్తే.. ఇక అంతే.. జనాన్ని బతకనీయడు. కేసీఆర్ నమ్మదగ్గ వ్యక్తి కాదు. ఆయనో విషసర్పం. కేసీఆర్‌కు తెలంగాణపై ప్రేమ లేదు. ఇక్కడి సంపదపై కన్నేశాడు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొవాలి" అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి అన్నారు. కేసీఆర్‌ను నమ్మి ఇప్పటికే తెలంగాణ ప్రజలు మోసపోయారని, మరోసారి ఆయన అధికారంలోకొస్తే భూములులాక్కుంటారని, పెన్షన్లు రావని ఆమె చెప్పారు. విజయశాంతి రాజకీయాల్లోకి వచ్చి 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 'విజయశాంతి 25 ఏండ్ల రాజకీయ ప్రయాణం' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశాంతిని బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ స్టేట్ చీఫ్ బండి సంజయ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి, తమిళనాడు బీజేపీ సహాయ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. ఇదే వేదికపై 'మన రాములమ్మ రాజకీయ ప్రస్థానం' పుస్తకాన్ని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. విజయశాంతి మాట్లాడుతూ.. "నా 25 ఏండ్ల రాజకీయ జీవితం చాలా పెద్ద ప్రయాణం. 1998 జనవరి 21న వాజ్ పేయి, అద్వానీని కలిశా. తెలంగాణకు జరిగిన అన్యాయంపై పోరాడేందుకే రాజకీయాల్లోకి వచ్చాను" అని తెలిపారు.

మిగతా 3లో

# పార్టీ వీడినవారు తిరిగొచ్చేయండి

- భాజపా ప్రభుత్వంతో ప్రజాస్వామ్య తెలంగాణ సాధించుకుందాం
- బండి సంజయ్ పిలుపు



విజయశాంతి రాజకీయాల్లోకి వచ్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్, తరుణ్‌ఛుగ్ తదితరులు

ఈనాడు, హైదరాబాద్: భాజపా సైద్ధాంతిక భావాలను కలిగిఉండి.. చిన్న చిన్న సమస్యలు, భావోద్వేగాలతో పార్టీని వీడిన నేతలంతా తిరిగి రావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా పోరాడేందుకు కలిసిరావాలన్నారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజాస్వామ్య తెలంగాణను సాధించుకుందామని చెప్పారు. భాజపా జాతీయ కార్యవర్గ సభ్యురాలు, మాజీ ఎంపీ విజయశాంతి రాజకీయాల్లోకి వచ్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంజయ్‌తో పాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు తరుణ్‌ఛుగ్, నేతలు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, వివేక్, బాబూమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారిణిగా విజయశాంతి ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారన్నారు. సాధారణ కార్యకర్త నుంచి నాయకుల వరకు అందరికీ భాజపాలో అవకాశాలు వస్తాయని గుర్తించాలని చెప్పారు. విజయశాంతి.. భాజపాలోనే 50 ఏళ్ల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆకాంక్షించారు.

## తెలంగాణ పేరుతో కొందరు మోసం చేశారు: విజయశాంతి

అవినీతిలేని క్రమశిక్షణ పార్టీ కావడంతోనే భాజపాలో చేరినట్లు విజయశాంతి తెలిపారు. కొందరు తెలంగాణ పేరుతో తనని మోసం చేశారని చెప్పారు. ఎంపీగా పోటీ చేసినప్పుడు కూడా ఓడించేందుకు ప్రయత్నం చేశారన్నారు. ఈ సారి గట్టిగా పనిచేస్తే భాజపా అధికారంలోకి రావడం ఖాయమని వెల్లడించారు.

## పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతికి సన్మానం



**విజయశాంతిని సన్మానిస్తున్న బండి సంజయ్, కిషన్ రెడ్డి, తరుణ్ చుగ్**

**దిశ, తెలంగాణ బ్యూరో:** సీఎం కేసీఆర్ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యానించారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి 25 ఏండ్లు రాజకీయ ప్రస్థానం పూర్తిచేసుకున్న నేపథ్యంలో నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆమెను సన్మానించారు. అనంతరం బండి మాట్లాడుతూ.. రాజకీయాల్లో ప్రసంశల కంటే విమర్శలే ఎక్కువగా ఉంటాయని, విజయశాంతి 25 ఏండ్లు రాజకీయాల్లో ఉండటం మామూలు విషయం కాదని పేర్కొన్నారు. విజయశాంతికి బీజేపీనే చివరి మజిలీ కావాలని ఆకాంక్షించారు. సైద్ధాంతిక భావాలు కలిగిన వారు తిరిగి బీజేపీలో చేరాలని బండి పిలుపునిచ్చారు. అధ్యక్షుడిగా తాను తప్పు చేసినా అడిగే హక్కు కార్యకర్తలకు ఉందని బీఆర్ఎస్‌లో ఆ పరిస్థితి ఉంటుందా? అని ప్రశ్నించారు.

విజయశాంతి మాట్లాడుతూ.. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. తప్పుడు మనిషి చేతిలోకి తెలంగాణ వెళ్లడం తనకెంతో బాధ కలిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల మేలు కోసం పనిచేస్తానన్నారు.

అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజయశాంతి రాజకీయ ప్రస్థానం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. తెలుగు ప్రజల అభిమాన నటిగా విజయశాంతి అందరి మన్ననలు పొందిందని, రాజకీయాల్లో 25 ఏండ్లు పూర్తిచేసుకోవడం అభినందనీయమన్నారు.